PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 176 | 09 శుక్రవారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం...



- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
- 120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ




తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసనట్లు చెఎంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పట పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.




# ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

## దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు

### ఢిల్లీలో ఇండియా కూటమి కీలక సమావేశం

### సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్

**అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్తంగా 'సేవ్ డెమోక్రసీ' మార్చ్‌లకు పిలుపు**

కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరును నిరసిస్తూ 'ఇండియా' విపక్ష కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని కూటమి డిమాండ్ చేసింది. ఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు..

## ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు

- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
- అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
- ఎట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ

యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియిలి లక్ష్యంయువత తమను అడుగుతున్నది ఒకని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.స్తేన్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.



- లోకల్ వార్‌కు కేడర్ రెడీ..
  వ్యూహానికి పదును
  లోకల్ ఫైట్‌కు టీడీపీ గేర్ మార్చింది!
- రాజంపేటలో కేడర్ సమీకరణ..
- ఐక్యతపై ఫోకస్,,
  రాజంపేటలో టీడీపీ ఎన్నికల హీట్!
- స్థానిక సమరానికి శ్రేణుల సమాయత్తం..
- నేతల దిశానిర్దేశం
  లోకల్ వార్‌పై టీడీపీ గురి!
- రాజంపేటలో విస్తృత భేటీ..
- కేడర్‌కు పక్కా ప్లాన్
  రాజంపేటలో టీడీపీ 'లోకల్ వార్'
- మంత్రం!
  ఐక్యత.. కేడర్ బలోపేతం..
- ఎన్నికలే టార్గెట్
  స్థానిక సమరానికి టీడీపీ శంఖం!
- రాజంపేటలో కదిలిన కేడర్..
- వ్యూహరచనకు శ్రీకారం

# రాజంపేటలో టీడీపీ కదనభేరి!





ఏపీ బ్యూరో (ప్రజా సీమ)

రాజంపేటలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో కార్యాచరణకు పదును పెడుతోంది. పట్టణంలోని ఏబీ చంద్రారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ, మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు సూచించారు.

మిగతా 2లో...

# బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..

### జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

### వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు

### కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు



రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రిఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మలఅజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రివైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు.

## నా ఆస్తులు రూ.1,400 కోట్లు,

# అన్నీ చట్టబద్ధమే..!

- కేంద్ర మంత్రి కుమారస్వామికి
  డీకే కౌంటర్
- నిరాశతో తనపై ఆరోపణలు
  చేస్తున్నారని విమర్శ
- సీఎంగా ఉన్నప్పుడు నైస్ ప్రాజెక్టుపై
  మౌనంగా ఎందుకున్నారని ప్రశ్న
- ఎలాంటి దర్యాప్తుకైనా తాను
  సిద్ధమని స్పష్టీకరణ
- బెదిరింపులకు, బ్లాక్‌మెయిళ్లకు భయ
  పడనని తేల్చిచెప్పిన శివకుమార్



తన ఆస్తుల విషయంలో కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి చేస్తున్న ఆరోపణలపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఘాటుగా స్పందించారు.




# ప్రయాణం రద్దయిందా?

- మీ రైలు టికెట్‌ను మరొకరికి బదిలీ చేయొచ్చు తెలుసా..!
- కన్ఫర్మ్ అయిన రైలు టికెట్‌ను ఇతరులకు బదిలీ చేసే అవకాశం
- కుటుంబ సభ్యులకు సులువుగా టికెట్ బదిలీ
- వివాహ బృందాలకూ వర్తించే సదుపాయం
- ఒక్కసారి మాత్రమే పేరు మార్పునకు అనుమతి
- ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్న రైల్వే శాఖ

# రాజంపేటలో టీడీపీ కదనభేరి!

మొదటిపేజీ తరువాయి

**కేడర్‌కు స్పష్టమైన దిశానిర్దేశం,,,**

పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో మరింత చురుగ్గా పనిచేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది. వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నేతలు స్పష్టం చేశారు. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంతో క్షేత్రస్థాయి సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించారు.

**"కార్యకర్తలే పార్టీకి బలం"**

రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజాసేవలో ప్రతి కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. కడప జిల్లా ఎలక్షన్ కో-ఆర్డినేటర్ గుణపాటి దీపక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో నాయకత్వాన్ని పటిష్టం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారంలో కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు ఆర్. భూపేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, నియోజకవర్గ అబ్జర్వర్ బి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## బిసి సంక్షేమ గురుకుల పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

**- వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వాసవి క్లబ్ పర్మనెంట్ ప్రాజెక్టులో భాగంగా గురువారం సర్కార్ తోపు,చేనేత నగర్ నందు గల మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలకు రూ.8,500 విలువ గల ఐదు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేయడం జరిగిందని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు తెలిపారు.ఇందులో నాలుగు సీలింగ్ ఫ్యాన్లు లక్కీ టైల్స్ అధినేత ముంటిమడుగు నగేష్,ఒక సీలింగ్ ఫ్యాన్ వాసవి క్లబ్ తరపున మొత్తం ఐదు సీలింగ్ ఫ్యాన్లు మదనపల్లె వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా వి.వి.కృష్ణారావు మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం విజ్ఞప్తి మేరకు విద్యార్థుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.వాసవి క్లబ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు తమ పరిధికి లోబడి సేవలను అందించడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వివి కృష్ణారావు,సెక్రటరీ వినయ్ కుమార్,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ముంటి మడుగు నగేష్,పులిరాజ్ ఆనంద్,అక్కిశెట్టి శ్రీనాథ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బికే అనిల్ కుమార్ పాల్గొన్నారు.




# గాల్లో ఉండగా పిడుగు.. దెబ్బతిన్న ఇండిగో విమానం ముక్కు

**పాట్నా నుంచి లక్నో వెళ్తున్న ఇండిగో విమానంపై పిడుగుపాటు**

**17,000 అడుగుల ఎత్తులో ఘటన**

**విమానంలోని 110 మంది ప్రయాణికులు, సిబ్బంది సురక్షితం**

**ఘటనపై డీజీసీఏ విచారణకు ఆదేశం**

పాట్నా నుంచి లక్నో వెళ్తున్న ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. 104 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ప్రయాణిస్తున్న విమానం గాల్లో ఉండగా పిడుగు తాకింది. ఈ ఘటనలో విమానం ముందు భాగం దెబ్బతిన్నప్పటికీ, పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఇండిగోకు చెందిన 6ఇ 625 విమానం బుధవారం పాట్నా నుంచి లక్నో బయల్దేరింది. విమానం 17,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పిడుగుపాటు ధాటికి విమానం ముందు భాగంలో ఉండే రాడోమ్ (నోస్ కోన్) దెబ్బతింది. అయినప్పటికీ, పైలట్ విమానాన్ని లక్నోలోని చౌధరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశాడు. షెడ్యూల్ సమయం కంటే 8 నిమిషాల ముందే ల్యాండ్ కావడం గమనార్హం. ఈ ఘటనపై ఇండిగో సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రతికూల వాతావరణం, వడగళ్ల వాన కారణంగానే విమానం రాడోమ్ దెబ్బతిన్నట్లు తెలిపింది. ప్రయాణికులందరూ తమ గమ్యస్థానంలో సురక్షితంగా దిగారని, ఈ విషయంపై సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించినట్లు పేర్కొంది. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విచారణ ప్రారంభించింది.ప్రస్తుతం దెబ్బతిన్న విమానాన్ని గ్రౌండ్ చేశారు. అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి, రెగ్యులేటరీ అధికారుల నుంచి క్లియరెన్స్ పొందిన తర్వాతే విమానం తిరిగి సేవలు ప్రారంభిస్తుందని ఇండిగో స్పష్టం చేసింది.

## నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సిద్ధం: ఎంపీడీవో శ్రీనివాసులు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందో తెలియకపోయినా, అధికారులు మాత్రం పూర్తి స్థాయిలో సన్నాహాలు ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అన్న అనుమానంతో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితర సిబ్బందితో పాల్గొని పోలింగ్ బాక్స్‌లను, సిద్ధం చేస్తున్నారు.




## అకాల మృతి చెందిన కొండేటి కుమార్ బాబుకు వైసీపీ నేతల నివాళి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం, అనంతం పల్లె గ్రామానికి చెందిన కొండేటి కుమార్ బాబు అకాల మృతి చెందడం పట్ల రైల్వే కోడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నేత, పుల్లంపేట మాజీ ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గురువారం నాడు అనంతంపల్లోని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బాబుల్ రెడ్డి, కుమార్ బాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడగలం శ్రీనివాసులు, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి పార్టీ అండగా ఉంటుందని బాబుల్ రెడ్డి హామీ ఇచ్చారు.



# నోబెల్ నాకే ఇవ్వాలి.. కానీ నా లాంటి వాళ్లకు ఇవ్వరనుకుంటా: ట్రంప్

**నోబెల్ శాంతి బహుమతి తనకే దక్కాలన్న అమెరికా అధ్యక్షుడు**

**ఎనిమిది వివాదాల్లో జోక్యం చేసుకున్నందుకు తనకు ఈ అవార్డు రావాలన్న ట్రంప్**

**అయితే నోబెల్ కమిటీ తనలాంటి వారికి బహుమతి ఇవ్వకపోవచ్చని అనుమానం**

**ఇరాన్‌తో యుద్ధం, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడంలో విఫలమైన వైనం**

**రేపు నోబెల్ శాంతి బహుమతి విజేతను ప్రకటించనున్న కమిటీ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నోబెల్ శాంతి బహుమతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2026 సంవత్సరానికి గాను ప్రకటించనున్న ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం తనకే దక్కాలని, అయితే నోబెల్ కమిటీ తనలాంటి వారికి ఆ బహుమతిని ఇచ్చే అవకాశం తక్కువని ఆయన అభిప్రాయపడ్డారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నార్వేజియన్ నోబెల్ కమిటీ రేపు (శుక్రవారం) విజేతను ప్రకటించనున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.గత ఏడాది నుంచి తాను ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు అర్హుడినని ట్రంప్ పలుమార్లు చెబుతూ వస్తున్నారు. తాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది కీలక వివాదాల్లో జోక్యం చేసుకున్నానని, అందుకే ఈ బహుమతికి తాను అర్హుడినని ఆయన అన్నారు. "ఇప్పుడు ఆ సమయం వచ్చింది. గత ఏడాది వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో తన నోబెల్ శాంతి బహుమతి పతకాన్ని నాకు బహూకరించారు. చరిత్రలో నా కన్నా ఎక్కువ అర్హులు ఎవరూ లేరని ఆమె చెప్పారు. ఇది పరోక్షంగా నాకు లభించిన గౌరవం" అని ట్రంప్ గుర్తుచేశారు.కంబోడియా, ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాల అధినేతలు తన పేరును నామినేట్ చేశారని ట్రంప్ చెప్పినప్పటికీ, దానిని ధ్రువీకరించే మార్గం లేదు. మరోవైపు తాను పరిష్కరించానని చెప్పుకుంటున్న కొన్ని వివాదాల్లో ఆయన దౌత్యపరమైన పాత్రను ఆయా దేశాలు అంగీకరించడం లేదు. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, కంబోడియా-థాయ్‌లాండ్ సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు చెలరేగడం ఇందుకు నిదర్శనం. తాను రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ట్రంప్ ఆ శాంతిని నెలకొల్పడంలో విఫలమయ్యారు. అలాగే, అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్‌తో ఏడు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపాయి. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికలకు ముందు అమెరికాలో గ్యాస్ ధరలు పెరగడానికి ఇది కారణమైంది. కాగా, ఈ ఏడాది బహుమతి రేసులో పోప్ లియో, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు, పాలస్తీనా భూభాగాల ప్రత్యేక ప్రతినిధి వంటి వారు ముందు వరుసలో ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట సన్నద్ధత

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా,పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాల వారీగా చేపట్టిన సన్నద్ధత,ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు అన్నమయ్య జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డీపీఓ రాధమ్మ,సంబంధిత అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్,పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ఎన్నికల సామగ్రి సమీకరణ,పోలింగ్ సిబ్బంది నియామకం,బ్యాలెట్ పేపర్ల ముద్రణ,స్టాట్యూటరీ,నాన్-స్టాట్యూటరీ ఫారాల సమీకరణ,భద్రతా ఏర్పాట్లు,బందోబస్తు ప్రణాళిక తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమగ్రంగా సమీక్షించారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశంపై కలెక్టర్ల నుంచి అభిప్రాయాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలుసుకున్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి,సిబ్బంది,ఇతర వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టి,జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.జిల్లాలోని పంచాయతీలు,మున్సిపాలిటీలలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కూడా ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీసు బందోబస్తు,భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్ వాడుతున్నారన్నది అబద్ధం: ఎలాన్ మస్క్

**ఇండియాపై స్టార్‌లింక్ సిగ్నల్స్ యాక్టివ్‌గా లేవని స్పష్టీకరణ**

**మణిపూర్ సరిహద్దుల్లో టెర్మినల్స్ దొరికాయన్న వార్తల నేపథ్యంలో ప్రకటన**

**దేశంలో 20 గేట్‌వే సైట్లు ఏర్పాటు చేశామన్న స్పేస్‌ఎక్స్**

**సేవలు ప్రారంభించేందుకు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని వెల్లడి**

భారత్‌లో ఉగ్రవాద లేదా తిరుగుబాటు సంస్థలు తమ స్టార్‌లింక్ సేవలను వినియోగిస్తున్నాయన్న వార్తలను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. "భారత్‌లో స్టార్‌లింక్ సిగ్నల్స్ ప్రస్తుతం నిలిపివేయబడ్డాయి (స్విచ్ ఆఫ్). కాబట్టి, ఎవరైనా ఏ కారణం చేతనైనా వాటిని వినియోగించారనే వార్తల్లో వాస్తవం లేదు" అని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు.ఇటీవల మణిపూర్-మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని తిరుగుబాటు గ్రూపుల నుండి భారత భద్రతా దళాలు స్టార్‌లింక్ టెర్మినల్లను స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే మస్క్ స్పందించారు. అయితే, ఒక నిర్దిష్ట ప్రాంతంలో శాటిలైట్ సిగ్నల్స్ అందుబాటులో లేనప్పుడు, కేవలం టెర్మినల్స్ ఉన్నంత మాత్రాన ఇంటర్నెట్ సేవలను పొందడం సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మరోవైపు, అక్టోబర్ 7న జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ 2026)లో స్పేస్‌ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ మాట్లాడారు. భారత భద్రతా నిబంధనలకు అనుగుణంగా దేశంలో ఇప్పటికే 20 గేట్‌వే సైట్లను ఏర్పాటు చేశామని, వినియోగదారుల డేటా దేశ సరిహద్దులు దాటకుండా కఠిన చర్యలు తీసుకున్నామని ఆమె వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అవసరమైన టెలికాం అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపులు పూర్తయితే వాణిజ్య సేవలను ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.దేశంలో ఇప్పటికీ దాదాపు 11,000 గ్రామాలకు 4జీ కవరేజీ లేదని, కొండ ప్రాంతాలు, అత్యంత మారుమూల ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడంలో స్టార్‌లింక్ కీలక పాత్ర పోషిస్తుందని స్పేస్‌ఎక్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.



ప్రజాసీమ

# పారదర్శకంగా 13 మద్యం దుకాణాలు కేటాయింపు






- 78 దరఖాస్తులతో ప్రభుత్వానికి రూ.2.34 కోట్ల ఆదాయం
- మిగిలిన 4 దుకాణాలకు త్వరలో మరో నోటిఫికేషన్
- జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లాలో 2026–27 సంవత్సరానికి పునరుద్ధరణకు నోచుకోని 17 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయగా,13 దుకాణాలకు 78 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తెలిపారు.గురువారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో దరఖాస్తుదారుల సమక్షంలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా లాటరీ నిర్వహించి 13 మద్యం దుకాణాలకు లైసెన్సుదారులను ఎంపిక చేశారు.ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున 78 దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.2.34 కోట్ల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.లాటరీ ద్వారా ఎంపికైన దరఖాస్తుదారుల వివరాలను అధికారిక రిజిస్టర్‌లో నమోదు చేశారు.లాటరీలో ఎంపికైన దరఖాస్తుదారులు నిబంధనల ప్రకారం వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లో నాలుగో వంతు,పర్మిట్ రూమ్ రుసుములో మూడో వంతు చెల్లించిన అనంతరం ఎంపికను ఖరారు చేసి,తదుపరి లైసెన్సులు జారీచేస్తామని అధికారులు తెలిపారు.2026–27 సంవత్సరానికి పునరుద్ధరణకు నోచుకోని 17 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయగా,13 దుకాణాలకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయని,మిగిలిన నాలుగు దుకాణాలకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.ఈ నాలుగు దుకాణాలకు త్వరలో మరో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.మధుసూదన్,ఏఈఎస్ వై.జోగేంద్ర,ఎక్సైజ్ సీఐలు,ఎస్ఐలు,సిబ్బంది,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో టీబీని పూర్తిగా నిర్మూలిద్దాం






- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు
- అట్టహాసంగా జోష్ గోడపత్రికల ఆవిష్కరణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్) వర్క్‌ప్లేస్ కార్యక్రమాన్ని గురువారం మదనపల్లెలో ఘనంగా నిర్వహించారు .కార్యాలయాలు ,విద్యా సంస్థలు,సంస్థలు,ప్రజల్లో క్షయవ్యాధి (టిబి)పై అవగాహన పెంపొందించడం,టీబీ లక్షణాలు ఉన్న అనుమానితులను ప్రారంభ దశలోనే గుర్తించడం, అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందేలా చూడడం,అలాగే టీబీ నిర్మూలనలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు .ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోష్ పోస్టర్ల ఆవిష్కరణ మదనపల్లెలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మదనపల్లె ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా చేతుల మీదుగా టిబి ముక్త్ భారత్ అభియాన్‌కు మద్దతుగా జోష్ టీమ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీబీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం,వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి పరీక్షలు చేయించుకునేలా ప్రజలను ప్రోత్సహించడం,టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు .ముఖ్య అధికారులు,విద్యార్థుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు,డీఎల్ఏటీఓ ఇన్‌చార్జి డాక్టర్ బి.రమేష్ బాబు,అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ మధుసూధన్‌రెడ్డి,ఎంపీడీవో ఎస్.తాజ్ మస్రూర్, ఎన్‌సీసీ అధికారి బాలాజీ హాజరయ్యారు.2030 నాటికి టీబీ నిర్మూలన లక్ష్యం,2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఎన్సిసి క్యాడెట్లు,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,మై భారత్ వాలంటీర్లు,జోష్ సభ్యులు ప్రజల్లో టీబీ లక్షణాలు, పరీక్షలు,చికిత్స, నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని,చికిత్సను మధ్యలో ఆపకుండా ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు పూర్తిచేయాలని తెలిపారు.సమిష్టి భాగస్వామ్యంతో టీబీ నిర్మూలన టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అధికారులు తెలిపారు.టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు స్పష్టం చేశారు.

# నెల్లూరు జిల్లా అబ్జర్వర్ల సమీక్ష సమావేశం





- టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

**సిద్ధవటం (ప్రజా సీమ)**

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గురువారం ఉదయం నెల్లూరు జిల్లా సంబంధించిన నియోజకవర్గ రెగ్యులర్ అబ్జర్వర్ల సమీక్ష సమావేశం నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు అబ్జర్వర్, ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దుండు రాకేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అబ్జర్వర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ సన్నాహక సమావేశాల్లో భాగంగా జిల్లాలోని అబ్జర్వర్ల సమావేశం నిర్వహించామని నియోజకవర్గాల వారీగా యాక్షన్ మరియు రిమార్కుల నమూనాలను నియోజకవర్గ మునిసిపాలిటీ మండల మరియు పంచాయతీల వారీగా తయారుచేసి పార్టీ వారి దృష్టికి విన్నవించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా పార్టీ ఎటువంటి కార్యాచరణ ప్రకటించిన చేయడానికి సంసిద్ధంగా ఉన్నానని వారన్నారు. పార్టీ వారి ప్రణాళికలతో నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లో మున్సిపాలిటీ జెడ్పిటిసి ఎంపీటీసీ పంచాయతీ ప్రెసిడెంట్ అన్ని స్థానాల్లోనూ గెలుపొందే విధంగా గట్టి కృషి చేసే దానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నారు.

# సోలార్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై కలకడ మండలంలో డిప్యూటీ ఈఈ శివయ్య అవగాహన సదస్సు...

**కలకడ ప్రజాసీమ :**

విద్యుత్ వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత్ బిజిలీ యోజన (రూఫ్‌టాప్ సోలార్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఈఈ శివయ్య సూచించారు. కలకడ మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఈఈ శివయ్య మాట్లాడుతూ ఇళ్లపై సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రాయితీలు, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి వినియోగదారుడు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సోలార్ ప్యానెళ్ల ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, గుర్తింపు పొందిన విక్రేతల ద్వారా మాత్రమే సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్ కుమార్, టీడీపీ మండల ఇన్‌చార్జి ప్రభాకర్ నాయుడు, బ్యాంకర్లు, సోలార్ విక్రేతలు, వినియోగదారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థ ప్రక్షాళన..బలోపేతానికి ప్రాధాన్యత

- నాణ్యమైన విద్య, అత్యుత్తమ మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి
- రూ.1.19 కోట్లతో కేజీబివి నూతన భవనాలు ప్రారంభం..

**చక్రాయపేట ప్రజాసీమ:**

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ.. బలోపేతానికి ప్రాధాన్యత కల్పిస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వెల్లడించారు. గురువారం చక్రాయపేట కేజీబివి లో రూ.1.19 కోట్లతో నూతన భవనాలను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఏపి సిఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబివి)లో చదువుతున్న నిరుపేద బాలికలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, వీరిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష అభియాన్ ఏపిసి అనురాధ, ఇఇ సంపత్, డిఇ శివప్రసాద్, ఎంపిడిఓ శివారెడ్డి, ఎంఇఓలు వెంకట సుబ్బయ్య, రవికిరణ్, కేజీబివి ప్రిన్సిపాల్ ప్యారి, ఉపాధ్యాయులు శివారెడ్డి, ఏరికలరెడ్డి, సాంబశివారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, జీవి రమణ, మునిరెడ్డి, రేవతిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మైసూరా రెడ్డి, మహేశ్వర రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ!

**పుంగనూరు ప్రజాసీమ :**

మండల పరిధిలోని చదళ్ళ రైతుసేవాకేంద్రంనందు గురువారం డివిజన్ లోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల సదుం మండలాల రైతుసేవాకేంద్రాల అధికారులకు మండల వ్యవసాయ అధికారులకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి హరిప్రియ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ లో ఎరువులను రైతులకు విక్రయించాలని తెలియజేశారు. ఎరువుల అమ్మకాల్లో పారదర్శకత, వినియోగం తగ్గించాలి అనే లక్ష్యంతో కేంద్రం ఈ యాప్ ను ప్రవేశపెట్టిందని.ఇప్పటికే ఈ యాప్ ద్వారా కాకినాడ, కృష్ణా జిల్లాలలో ఈ ప్రక్రియ అమలు అవుతున్నదని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు మజీద్ అహ్మద్, పుంగనూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారులు నవంత్ బాబు, రాధ, మోహన్ కుమార్, సుధాకర్, జ్యోత్స్న, జ్యోతమ్మ మండల రైతుసేవాకేంద్రాల అధికారులు పాల్గొన్నారు.



# రైతుల పరిస్థితి చాలా దయనీయం

**- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి**

**- దెబ్బతిన్న అరటి పంటలు పరిశీలన**

**వేంపల్లె ప్రజాసీమ:**

రాష్ట్రంలోని రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. గురువారం ఇటీవల అకాల వడగండ్ల వాన, పెనుగాలులకు నెలమట్టమైన అరటి పంటలను తులసిరెడ్డి పరిశీలించారు. మండలంలోని తాళ్లపల్లి, నందిపల్లి, కుప్పాలపల్లి, వెలమవారిపల్లి, బక్కనగారిపల్లి గ్రామాల్లో అరటి రైతులతో తులసిరెడ్డి మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ వైఫల్యాలు రైతుకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, కూలీలు, ఎరువులు, క్రిమిసంహారక ధరలు పెరగడంతో పెట్టుబడి ఖర్చు విపరీతంగా పెరిగిందన్నారు. రైతులు అరటికి దాదాపు ఎకరాకు రూ. 1.50 లక్ష ఖర్చు పెట్టారన్నారు. అకాల వడగండ్ల వాన, పెనుగాలులకు పంట పూర్తిగా నెలమట్టమై భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు కనీసం రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారని, అప్పు తెచ్చే మార్గం కానరాక ఆత్మాభిమానంతో కొందరు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్నారు. రైతులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించేందుకు వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాయని, సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు రూ.75 వేలు వరకు తమిళనాడు ప్రభుత్వం రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి కోసం రెండో విడత భూసమీకరణలో ఏడు గ్రామాల రైతులకు ఒక్కో కుటుంబానికి రూ. 1.50 లక్ష రుణ మాఫీ చేసిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, ధ్రువకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రమణ, నాగరాజు, బద్రీ, రాఘవయ్య, శేఖర్, రైతులు పాల్గొన్నారు.



# సమతుల్యమైన పోషకాహారం అందించడమే లక్ష్యం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ**

**వేంపల్లె ప్రజాసీమ:**

చిన్నారులకు, గర్భిణీ, బాలింత మహిళలకు సమతుల్యమైన పోషకాహారం అందించడమే జాతీయ పోషణ మాసం లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ తెలిపారు. గురువారం మండలంలోని నాగూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత తగ్గించడం, తల్లులు, పిల్లల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, బాలల సమగ్ర వికాసానికి అవసరమైన వాతావరణం కల్పించడమే పోషణ మాసం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీలత, తల్లులు, పిల్లలు, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**- బిజెపి నేత గాలిహరిప్రసాద్**

**వేంపల్లె ప్రజాసీమ:**

భారత దేశంలోని ఆధ్యాత్మిక, పుణ్యక్షేత్రాలు, చారిత్రక వారసత్వ ప్రాంతాలను ఆధునిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆ రంగానికి పెద్దపీట వేస్తోందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని విశేష ప్రాధాన్యత కల్పిస్తూ ప్రసాద్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. 2014-15లో ప్రారంభమైన ఆ పథకం ద్వారా మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రత, బద్రత, రహదారి, చివరి మైలు కనెక్టివిటీ, పార్కింగ్, తాగునీరు, సమాచార కేంద్రాలు, నిఘా కెమెరాలు తదితర మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆ పథకం కింద 54 ప్రాజెక్టులకు రూ. 1726 కోట్లు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్రంలోని అమరావతి, శ్రీశైలం, సింహాచలం ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ప్రాజెక్టులు చేపట్టగా.. అన్నవరం ఆలయ పట్టణంలో యాత్రికుల సౌకర్యాల అభివృద్ధికీ రూ. 25.33 కోట్లు మంజురైనట్లు వెల్లడించారు. ఆధ్యాత్మిక సంపదను ఆధునిక పర్యాటక మౌలిక వసతులతో అనుసంధానం చేయడం ద్వారా వారసత్వ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి, స్థానిక ఉపాధి మెరుగు పరిచేందుకు దోహద పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుష్పలత, రంగారెడ్డి, శివకృష్ణ, సురేష్, దశరథ తదితరులు పాల్గొన్నారు.




# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫోటో గ్రాఫర్ ప్రేమ్ కుమార్ రెడ్డి కుటుంబానికి వేంపల్లె ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ తరుపున ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఆ యూనియన్ సభ్యులు మృతునికి సంతాపం వ్యక్తం చేస్తూ సోదరుడు చందు కి నగదు అందించారు. ఫోటో గ్రాఫర్ కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆ రోడ్డు ప్రమాదంలోనే మృతుని సోదరుడు చందు కూడా గాయాలయ్యాయి. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు పరామర్శించారు. ఈ యూనియన్ సభ్యులు మేడా శ్రీనివాసులు, సాయిరాం దివాకర్ రెడ్డి, మహేష్, బాబు, గణపతి, సూరి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.




# సంతానం లేని దంపతులకు సువర్ణ అవకాశం

**- నేడు ఉమాదేవి ఆసుపత్రిలో ఉచిత ఐయుఐ,ఐవిఎఫ్ శిబిరం**

**- ప్రముఖ గైనకాలజిస్ట్ చింతంరెడ్డి ఉమాదేవి వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,విజయభారతి పాఠశాల పక్కన గల ఉమాదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో సంతాన సాఫల్య సమస్యలపై ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చింతంరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ వైద్యశిబిరం నేడు అనగా అక్టోబర్ 9వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు.ఈ శిబిరానికి నాతోపాటు,డాక్టర్ అర్చన కార్తీక్ ఎంబీబీఎస్,డిజిఓ,డి.ఎన్. బి,ఎఫ్ఆర్ఎం, ఎఫ్ఐసిఓజి,ఐవీఎఫ్ స్పెషలిస్ట్ పాల్గొని వైద్యసేవలు అందిస్తామని తెలిపారు.దీర్ఘకాలంగా సంతానం పొందని దంపతులు,40 సంవత్సరాలు దాటిన వారు,ట్యూబ్స్ మూసుకుపోయిన వారు,తరచుగా గర్భస్రావం అయ్యేవారు,పురుషుల్లో వీర్యకణాల లోపం ఉన్నవారు,అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అనంతరం తిరిగి గర్భధారణ కోసం ప్రయత్నిస్తున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించబడునన్నారు.ఉచిత ఓపి,ఉచిత స్కానింగ్,పురుషులకు ఉచిత వీర్య పరీక్షలు ఈ శిబిరం ప్రత్యేకత అన్నారు.అలాగే ఐయుఐ,ఐవిఎఫ్,ఐసిఎస్ఐ,ఐఎంఎస్ఐ వంటి సంతాన సాఫల్య చికిత్సలకు సంబంధించిన వైద్య సలహాలు అందించబడునన్నారు .ఉచిత ఓపి నమోదు కొరకు 8897841666,8247698019 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గంతోపాటు జిల్లాలోని సంతానం లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చింతంరెడ్డి ఉమాదేవి పిలుపునిచ్చారు.




# తంబళ్లపల్లె సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ ఏకగ్రీవం

**- ఎన్నికల అధికారిగా డాక్టర్ మునిగోపాలకృష్ణ వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తంబళ్లపల్లి సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ ఏకగ్రీవమైంది.స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఎన్నికల అధికారిగా డాక్టర్ మునిగోపాలకృష్ణ,అబ్జర్వర్ గా తిమ్మయ్య,సహాయకులుగా రామచంద్రయ్య ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి.అధ్యక్షులుగా మాజీ జెడ్పిటిసి ఎం.రామచంద్ర,కార్యదర్శిగా శేఖర్,రెడ్డి సాహెబ్,ట్రెజరరుగా జి.గంగుల్ రెడ్డి,వైస్ ప్రెసిడెంటుగా బి.నారాయణ నాయుడు,జాయింట్ సెక్రటరీగా బాలకృష్ణారెడ్డి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఏటి కృష్ణప్ప,టీ.నరసప్ప నాయుడు,ఎం .కృష్ణారెడ్డి,కే.పార్వతమ్మ,దేరంగుల చిన్న పాపమ్మ ఎన్నికయ్యారు.ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ ప్రతి నెల సమావేశం నిర్వహించాలని,మూడు నెలలకు ఒక పర్యాయము జిల్లాస్థాయి సమావేశాలకు అధ్యక్ష,కార్యదర్శులు హాజరు కావాలన్నారు.అదేవిధంగా సభ్యుల సంఖ్యను పెంచి సీనియర్ సిటిజన్లకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. అనంతరం పరిశీలికులు తిమ్మయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిఎంసు ఐకమత్యంగా సమస్యలు ఎదురైనప్పుడు మాకు తెలియపరిస్తే మేము వచ్చి సామరస్యంగా పరిష్కరిస్తామని తెలియజేశారు.సహాయకులు రామచంద్రయ్య వయోవృద్ధులకు భగవద్గీత సారాంశాన్ని ముచ్చటగా మూడు వాక్యాలతో వివరించారు.




# గంగమ్మ ఒడికి చేరుకున్న అతి భారీ ఏకదంత వినాయకుడు

**- 25 రోజులపాటు విశేష పూజలు,అభిషేకాలు**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కళాబృందాలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం,సిటిఎం రోడ్డు,జీఆర్టీ జ్యువలరీస్ ఎదురుగా ఏకదంతాయ మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన భారీ ఏకదంత వినాయకుడు గంగమ్మ ఒడికి చేరుకున్నారు.మదనపల్లె ప్రజలనే కాదు,చుట్టుపక్కల గ్రామాలు,పట్టణాల ప్రజలను సైతం తనవైపు తిప్పుకున్నాడు.25 అడుగుల గణనాథుడు 25 రోజుల నిత్యపూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవం భక్తి,కళ,సంస్కృతి,సంప్రదాయాల మహాసంగమం నడుమ కన్నుల పండుగలా సాగింది.మదనపల్లెకు మరో ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చిన అద్భుతం ఏమిటంటే పూరీ జగన్నాథ ఆలయంపైన రెపరెపలాడే పవిత్ర జెండా,ఏకదంతాయ మిత్ర మండలి మండపంపైకి చేరడమని తెలిపారు.ఇది కేవలం ఒక జెండా కాదు,ఒక ఆధ్యాత్మిక అనుభూతి,ఒక మహద్భాగ్యం,మదనపల్లెకు దక్కిన అపూర్వ గౌరవం.ఈ 25 రోజుల వేడుకలకు ఘనమైన ముగింపుగా అక్టోబర్ 8న జరిగిన వినాయక నిమజ్జన మహోత్సవం మదనపల్లె చరిత్రలోనే ఒక అద్భుత దృశ్యంగా నిలిచిపోయింది.కాశీ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశంలోని వివిధ ప్రాంతాల కళలు,సంప్రదాయాలను ప్రతిబింబించేలా దాదాపు 350 నుంచి 400 మంది కళాకారులు ఈ మహా ఊరేగింపులో పాల్గొని తమ అద్భుతమైన కళా ప్రదర్శనలతో మదనపల్లెను హోరెత్తించారు.నాసిక్ డోలు,నరసింహ అవతారం,హోస్పేట్ డ్రమ్స్,తెలంగాణ-ఆంధ్ర సంప్రదాయ కళలు,తెనాలి కళాకారుల ప్రదర్శనలు,డిజె కోలాటం,చెండమేళం,తెయ్యం,బ్యాండ్ సెట్స్,కొమ్ములు,చక్కభజన,పిల్లనగ్రోవి వాయిద్యాలు,పాలకీలు ఆకర్షణగా నిలిచాయి.ఇలా ఒక్కో కళారూపం,ఒక్కో సంప్రదాయం,ఒక్కో వాయిద్యం పువీధుల్లో ఒక మహాకళా వైభవాన్ని ఆవిష్కరించింది.వేలాది మంది ప్రజలు రోడ్లకు ఇరువైపులా నిలబడి భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో తమ ప్రియమైన ఏకదంతుడి మహా ఊరేగింపును వీక్షిస్తూ వీడ్కోలు పలికారు.చిన్నారుల నుంచి పెద్దల వరకు,మహిళల నుంచి యువత వరకు మదనపల్లె మాత్రమే కాదు,చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలివచ్చి ఒక్కసారిగా మ భక్తిసాగరంగా మార్చేశారు.ఇది కేవలం ఒక వినాయక చవితి వేడుక కాదు,ఇది భక్తికి ప్రతిరూపం,ఇది కళలకు వేదిక,ఇది సంప్రదాయాలకు పండుగ,ఇది మదనపల్లె ఐక్యతకు ప్రతీక,ఇది ఏకదంతాయ మిత్ర మండలి సృష్టించిన ఒక మరపురాని చరిత్రని పట్టణ ప్రజలు,భక్తులు అభివర్ణించారు.



# డిగ్రీ కళాశాల విద్యార్థి రాఘవేంద్ర కు గోల్డ్ మెడల్!

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని ప్రభుత్వశుభారామ్ డిగ్రీ కళాశాల విద్యార్థి రాఘవేంద్రకు ఎస్ వి యు నిర్వహించిన 2026-27 అంతర్ కళాశాల క్రీడా 57-60 కిలోల బరువుపోటీల విభాగంలో ప్రథమ స్థానం సాధించినందుకు అతనికి గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగిందని పిడి రాంకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్.కె అన్వర్ మాట్లాడుతూ రాఘవేంద్ర విజయం కళాశాలకు గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. టి. శ్రీనివాస్, అనిల్ కుమార్, సుబ్బయ్య నాయుడు అధ్యాపక బృందం విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని అతనికి అభినందనలు తెలియజేశారు.




# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా భారత వైమానిక దళదినోత్సవం

**- హాజరైన ఎన్‌సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ చరణ్ కూచి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం 94వ భారత వైమానిక దళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్‌సీసీ కేర్‌టేకింగ్ ఆఫీసర్ చరణ్ కూచి మాట్లాడుతూ భారత వైమానిక దళం దేశ సార్వభౌమత్వం,భద్రత,రక్షణలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు.వైమానిక దళ సిబ్బంది తమ ధైర్యసాహసాలు ,క్రమశిక్షణ,అంకితభావంతో దేశ రక్షణకు నిరంతరం సేవలందిస్తున్నారన్నారు యువతలో దేశభక్తి,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,సేవా భావాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.ఎన్‌సీసీ క్యాడెట్లు భారత వైమానిక దళం సాధించిన విజయాలు,సాంకేతిక పురోగతి,ఆధునిక రక్షణ వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు,భవిష్యత్తులో దేశ సేవకు తమవంతు కృషి చేసేలా లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు.ముఖ్యంగా భారత వైమానిక దళంతోపాటు రక్షణ రంగంలో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలపై యువతకు అవగాహన కల్పించడంలో ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు భారత వైమానిక దళం అంశంపై క్విజ్,చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొని వైమానిక దళంపై తమ పరిజ్ఞానం,సృజనాత్మకత,దేశభక్తి భావాలను ప్రదర్శించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్యాడెట్లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ కేర్‌టేకింగ్ ఆఫీసర్ చరణ్ కూచి,ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాడెట్లు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

గొల్లప్రోలు :(ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలో అర్నాబ్ తుఫాను కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డ బాధితులకు అండగా నిలిచేందుకు కూటమి పార్టీలు ముందుకు వచ్చాయి. గొల్లప్రోలు పరిధిలోని 7వ నెంబర్ డిపో వద్ద గురువారం బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం ప్యాకెట్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ పప్పు మరియు వంట నూనె ప్యాకెట్‌తో కూడిన కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. తుఫాను వల్ల సర్వస్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం, పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయని తెలిపారు. బాధితులకు అండగా నిలవడమే తమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.అనంతరం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ.. తుఫాను వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడానికి కూటమి పార్టీలు ఎల్లప్పుడూ ముందుంటాయని స్పష్టం చేశారు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట భాస్కర్,అధికారులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగ్గయ్య చెరువులో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

పిఠాపురం: (ప్రజా సీమ )

పట్టణంలో ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్ ఎస్.టి.వి. రాజేశ్వరరావు గురువారం 11వ సచివాలయం పరిధిలోని జగ్గయ్య చెరువు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల పనితీరును పరిశీలించారు. స్థానిక ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్.. పనుల్లో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల పురోగతిని తనిఖీ చేశారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు.పట్టణంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీరు, వీధి దీపాలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.తనిఖీల్లో జనసేన నాయకులు, జనసేన సైనికులు బాలిపల్లి రాంబాబు, చంద్రశేఖర్ స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, 11వ సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# చిన్న జగ్గంపేటలో అంగన్వాడీ ఉత్సవం

గొల్లప్రోలు: (ప్రజా సీమ )

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని గురువారం చిన్న జగ్గంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సీహెచ్ఎస్‌కే దుర్గాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను కేవలం గణాంకాల రూపంలో కాకుండా లబ్ధిదారుల అనుభవాల రూపంలో సమాజానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు అందుతున్న సేవలు, వాటి ప్రయోజనాలను తల్లులకు వివరించారు. అనంతరం పలువురు తల్లులు తమ అనుభవాలను పంచుకున్నారు. పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి వారి అభివృద్ధికి విశిష్ట సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తను తల్లులు సత్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- భాజపాకి అనుకూలమైన సర్ ప్రక్రియను ఆపాలి
- సిఈసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
- ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమాన్ని బలపరచండి
- మదనపల్లిలో కదం తొక్కిన ఇండియా బ్లాక్ నాయకులు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఓట్ చోరీకి వ్యతిరేకంగా,ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును ఉద్దేశపూర్వకంగా తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని,ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో గురువారం బెంగళూరు బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇండియా బ్లాక్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీసీసీ జనరల్ సెక్రటరీ అల్లా బకస్,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్,సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప,సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి,ఆప్ నాయకులు రహీం బాషా మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి నాయకులతో కుమ్మక్కై బిజెపి గెలుపుకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి,భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును ఉద్దేశపూర్వకంగా తొలగించే ప్రయత్నం చేశారని,దేశంలో 13 కోట్ల పైచిలుకు ఓట్లు ఇప్పటికే తొలగించారని,బిజెపి వ్యతిరేక ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని,ముస్లిం మైనారిటీ,క్రిస్టియన్,దళిత ఓట్లను తొలగించి బిజెపికి తన మిత్రపక్షాల గెలుపు కోసం సర్ ప్రక్రియ ఉపయోగిస్తున్నారన్నారు.గత రెండు రోజుల నుంచి ఢిల్లీలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీని విచక్షణ రైతంగా అత్యంత దారుణంగా అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటనిన్నారు.ఢిల్లీ,బాంబే నగరాల లో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో నాయకులను విద్యార్థులను అణచివేస్తున్న తీరు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని,ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో గెలవలేని బిజెపి దొడ్డిదారిన ఎన్నికల కమిషనర్ను ముందుపెట్టి,సర్ ప్రక్రియను నిర్వహించి ప్రజల ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని బీజేపీ చిదిమేస్తుందన్నారు.గత ఐదు సంవత్సరాల క్రితం చంద్రబాబునాయుడు గారు ప్రజా స్వామ్యం అపహాస్యం అవుతుందని,ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామ్యంగా నిర్వహిస్తున్నారని ఆరోపణ చేసిన వ్యక్తి,నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి తీర్థం పుచ్చుకున్నాక,ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ ను దేశమంతా ఓట్ చోర్ అని పిలుస్తున్నా చంద్రబాబు నాయుడుకి మాత్రం జ్ఞానేశ్ కుమార్ కడిగిన ముత్యంలా కనిపిస్తున్నారన్నారు.ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి కూడా ఎన్నికల ప్రక్రియలు




అప్రజాస్వామ్యంగా నడుస్తున్నాయని అంటున్నారని,ఈ విషయాన్ని ప్రజా బహుళ్యంలోకి వచ్చి నిలదీయాలన్నారు.ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతుగా యావత్ భారత దేశ ప్రజానీకం మద్దతు తెలియజేసి లౌకిక ప్రజాస్వామ్యాన్ని,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని,ఓటు చోరీకి పాల్పడ్డ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాంబశివ మురళి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,ముబారక్ ఖాన్,ఖాదర్ బాషా,మీనా కుమారి,రవీంద్ర,ఈశ్వరయ్య,ఇలాహి,నాగరాజ,మహబ రాబ్ పీర్,నరసింహ నాయక్,రాజశేఖర్ నాయక్,మహమ్మద్ అలీ,నాగరాజ,పాలేటి,చాంద్ బాషా,మస్తాన్ ,జీవన్,హరి తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్,బి.జి.ఎస్.యు యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం






- మిట్స్ యూనివర్సిటీ అవలంబిస్తున్న విధానాలు అద్భుతం
- బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం వైస్ ప్రోవోస్ట్ డాక్టర్ రామ్ వీరపనేని ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీని గురువారం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఏ)లోని ఒహాయోకు చెందిన బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ (బి.జి.ఎస్.యు) అకడమిక్ అఫైర్స్ వైస్ ప్రోవోస్ట్ డాక్టర్ రామ్ వీరపనేని సందర్శించారు.మిట్స్ మరియు బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీల మధ్య ఇప్పటికే ఉన్న అవగాహన ఒప్పందం (ఎంఓయు) నేపథ్యంలో ఈ పర్యటన అంతర్జాతీయ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు మిట్స్ విద్యార్థులకు అంతర్జాతీయ విద్యా అవకాశాలు,గ్లోబల్ ఎక్స్‌పోజర్‌ను పెంపొందించే దిశగా కీలకంగా మారనున్నదని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు.మిట్స్ లో ఇటీవల ఏర్పాటు చేసిన ఆధునిక,అధునాతన ప్రయోగశాలలను సందర్శించారు.వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరికరాలు,ప్రయోగశాల సదుపాయాలు,పరిశోధన వసతులను ఆయన పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా ఇరు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు విద్యార్థుల రాకపోకలు,అంతర్జాతీయ విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు,అధ్యాపకుల మార్పిడి,సంయుక్త విద్యా కార్యక్రమాలు,పరిశోధన సహకారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా మిట్స్ విద్యార్థులకు బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీలో ఒక సెమిస్టర్ పాటు చదువుకునే అవకాశం కల్పించే దిశగా చర్చించారు.అలాగే ఇరు విశ్వవిద్యాలయాల మధ్య మరింత బలమైన విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పరచుకునేందుకు అంతర్జాతీయ విద్యార్థి మార్పిడి ఒప్పందం (ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ అగ్రిమెంట్) చేసుకునే అంశంపై ఇరు వర్గాలు సానుకూలంగా చర్చించారు.కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీతో మిట్స్‌కు ఉన్న విద్యా సంబంధాలను మరింత విస్తరించేందుకు ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ముఖ్యంగా మిట్స్ విద్యార్థులకు ఒక సెమిస్టర్ విదేశీ విశ్వవిద్యాలయంలో చదివే అవకాశం లభించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యా పరిజ్ఞానంతోపాటు భిన్న సంస్కృతులు,విద్యా విధానాలను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.ఈ విధమైన అంతర్జాతీయ విద్యా మార్పిడి కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు,పరిశోధనా దృక్పథం,అంతర్జాతీయ పోటీ సామర్థ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.మిట్స్ విద్యార్థులకు అమెరికాలో ఉన్నత విద్య,అంతర్జాతీయ పరిశోధన మరియు ఇతర విద్యా అవకాశాలను మరింత సులభతరం చేసే దిశగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అసోసియేట్ డైరెక్టర్–ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయలక్ష్మి,డీన్లు,విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించండి ,,





## ఎన్నికల పరిశీలకులు మరియు పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కి మందా శ్రీనివాసులు వినతి

రాజంపేట,(ప్రజాసీమ)

ఎన్నో ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొని రెండు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్న తనకు రాజంపేట మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు గురువారం ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నికల పరిశీలకులు దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు కు మందా శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి కార్యకర్త నుండి పట్టణ యువత అధికార ప్రతినిధిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, రాపూరు ఎన్నికల పరిశీలకులుగా అనేక విభాగాలలో 23 ఏళ్లుగా సేవలు అందిస్తూ పార్టీ కోసం పని చేశానని అన్నారు. మదన్ మోహన్ రెడ్డి, పసుపులేటి బ్రహ్మయ్య, మేడా మల్లిఖార్జున రెడ్డి, బత్యాల చెంగల రాయుడు నుండి నేటి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు వరకు అభ్యర్థులు ఎవరైనా వారి వెంట నిలిచి పార్టీకి అండగా నిలిచానని., వైసిపి నాయకులు దౌర్జన్యాలు, భౌతిక దాడులకు దిగినా ఎదురొడ్డి నిలబడి పసుపు జెండా మోశానని పేర్కొన్నారు. క్రమశిక్షణతో, అంకిత భావంతో అత్యంత విధేయుడుగా ఉన్న తనకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో 20 శాతంగా ఉన్న ఎస్సీ ఓటర్లతో పాటు అన్ని సామాజిక వర్గాల వారిని కలుపుకొని రాజంపేట పురపాలికలో పసుపు జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పెద్దలు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించవలసినదిగా కోరారు. దళితుల్లో, ఇతర సామాజిక వర్గాలలో విశేష ప్రజారణ కలిగిన తనకు అవకాశం కల్పిస్తే టీడీపీ విజయం నల్లేరు మీద నడక వలే సుగమం అవుతుందని పేర్కొన్నారు.

ప్రజాసీమ

# ప్రజా సేవలో మోదీ 25 ఏళ్లు.. పిఠాపురంలో సేవా కార్యక్రమాలు





## మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం

**పిఠాపురం:(ప్రజా సీమ )**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా ప్రతినిధిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిఠాపురం పట్టణంలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాలను కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కీర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం మెడికల్ క్యాంప్‌లో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగుతూ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండటం విశేషమన్నారు. వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలను మరింతగా ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఫైవ్ మాన్ కమిటీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఒదూరి కిషోర్, జనసేన పార్టీ టౌన్ ఇన్‌చార్జి చిక్కాల వరలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, కూరాకుల అరవింద్, బొజ్జా కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, కంచర్ల భవానీ శంకర్, దానం లాజర్ బాబు, జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

### - జిల్లా బిసి సంక్షేమ,సాధికారిత అధికారిణి పి.తేజస్విని

**మదనపల్లె (ప్రజా సీమ) :**



యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ,మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ,స్టడీ మెటీరియల్‌తోపాటు భోజన,వసతి సౌకర్యాలు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ,సాధికారిత అధికారిణి పి.తేజస్విని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అన్నమయ్య జిల్లా అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాల యం,బి.టి. పీజీ కాంపౌండ్,రూమ్ నం.143,మదనపల్లెలో దరఖాస్తు చేసుకోవాలన్నారు .దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించిన కేంద్రాల్లో సివిల్ సర్వీసెస్ సిలబస్ ఆధారంగా స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్,రిజర్వేషన్ ప్రాతిపదికన 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి,విజయవాడ గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నవంబర్ 16 నుంచి ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు ఉచిత భోజన,వసతి సౌకర్యాలు కల్పిస్తారు.అభ్యర్థులు బయోడేటాతో పాటు 10వ తరగతి,డిగ్రీ మార్కుల జాబితాలు,కుల ధృవీకరణ పత్రం,తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1 లక్షలోపు ఉన్నట్లు తెలిపే తాజా ఆదాయ ధృవీకరణ పత్రం,ఆధార్,బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జతచేసి దరఖాస్తు సమర్పించాలన్నారు.మరిన్ని వివరాలకు 7989819470 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ,సాధికారిత అధికారి పి.తేజస్విని కోరారు.

# ఈనెల 12 నుండి బోయకొండలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### - శ్రీరామ్ చినబాబు,కూటమి నేతలకు ఆహ్వానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లె మండలంలో వెలసిన శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఈనెల 12వ తేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీడీపీ సీనియర్ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు,రన్ టీవీ ఛానల్ అధినేత,జనసేన నాయకులు సిరివేలు చరణ్ కుమార్లకి అరుణ్ ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ నెల 12 నుండి 20 వరకు శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానం నందు జరిగే దసరా మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,కూటమి నేతలని కోరారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖ శక్తిక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన బోయకొండలో ప్రతి ఏడాది నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది సైతం బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు.ఈ ఉత్సవాలకు కూటమి నాయకులతో కలిసి పాల్గొంటానని తెలిపారు.బోయకొండ గంగమ్మ తల్లి కృపాకటాక్షాలతో ప్రజలు ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.టీడీపీ నాయకులు బండి అమర,మనోహర్ కూడా శ్రీరామ్ చినబాబుతో కలిసి ఆహ్వానం అందుకున్నారు.



# ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా హ్యాక్‌థాన్ ప్రారంభం

### సైబర్ సెక్యూరిటీపై విద్యార్థుల ప్రతిభకు వేదికగా 'సాధన--2కె26'

**గొల్లప్రోలు: (ప్రజా సీమ )**






మండలంలోని చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో 'సాధన--2కె26' జాతీయ సాంకేతిక కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ అంశంపై మూడు రోజుల హ్యాక్‌థాన్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. కాగ్నిటో ఇన్‌సైడ్ ప్రతినిధులు, ఏఐ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, డేటా భద్రత, ఆన్‌లైన్ మోసాలకు సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో హ్యాక్‌థాన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలను గుర్తించి, వినూత్న పరిష్కారాలను రూపొందిస్తున్నారు. వారి ఆలోచనా విధానం, సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ నైపుణ్యాలను పరిశీలిస్తున్నారు. సాధన--2కె26లో భాగంగా పేపర్ ప్రెజెంటేషన్ కూడా నిర్వహించారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సేఫ్టీ తదితర సాంకేతిక అంశాలపై విద్యార్థులు పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. కాగ్నిటో ఇన్‌సైడ్ సీఈఓ అనిత వడ్డీ, సీటీఓ డాక్టర్ పి. వెంకట్ పాల్గొని సైబర్ సెక్యూరిటీ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకు వచ్చి వినూత్న ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వై.ఎన్. రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించడంలో దోహదపడతాయని తెలిపారు .కార్యక్రమ ప్రధాన ఉద్దేశం సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంపొందించడంతో పాటు భవిష్యత్ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను విద్యార్థుల్లో అభివృద్ధి చేయడమేనని ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎం. సుబ్బారావు, టి. ప్రేమ్ బోస్కో తెలిపారు.

# టమోటా మార్కెట్ అభివృద్ధిలో సరికొత్త నూతన శకం





### - జాక్‌పాట్ విధానం రద్దు,చిన్నక్రేట్ల విధానంతో రైతులకు మేలు

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఏఎంసి ఛైర్మెన్ జంగాల శివరాం రాయల్ స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆసియాలోనే అతిపెద్దదైన వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలక కమిటీ ఏడాది పాలనలో రైతుల సంక్షేమం,మార్కెట్‌యార్డు అభివృద్ధికి పలు కీలక చర్యలు చేపట్టినట్లు మార్కెట్‌యార్డు చైర్మన్ జంగాల శివరాం తెలిపారు.కమిటీ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సమావేశానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాయలసీమ కో–కన్వీనర్ రాందాస్ చౌదరి,భాజపా సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,టీడీపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌యార్డులో అమలులో ఉన్న జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేసినట్లు జంగాల శివరాం తెలిపారు.మండీ యజమానులు,వ్యాపారులు,రైతుల సహకారంతో చిన్న క్రేట్ల విధానాన్ని వంద శాతం విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ విధానం ద్వారా ఈ సీజన్‌లో మార్కెట్‌యార్డుకు రికార్డు స్థాయిలో టమాటాలు తరలివచ్చాయని,దీని ద్వారా రైతులకు ప్రయోజనం కలిగిందని తెలిపారు.టమోటా ధరలు పతనమైన సమయంలో రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.అధికారులు,మార్కెట్ సెక్రటరీ సమక్షంలో రైతుల నుంచి మద్దతు ధరకు టమాటాలను కొనుగోలు చేసి,వివిధ ప్రాంతాల్లోని రైతుబజార్లకు తరలించడం ద్వారా రైతులను ఆదుకున్నామని వివరించారు.మార్కెట్ యార్డులో సుమారు 40 ఏళ్లుగా భారీవర్షాలు కురిసిన ప్రతిసారీ వరద నీరుచేరి మండీలు మునిగిపోతున్న సమస్య ఉందని జంగాల శివరాం తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా రూ.50 లక్షలతో స్టార్మ్ డ్రైనేజీ పనులకు అనుమతి లభించిందన్నారు.పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని,త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.మార్కెట్‌యార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎస్.ఆర్ షాపింగ్ మాల్ సహకారంతో అత్యాధునిక ఆర్వో ప్లాంట్,వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పాత మరుగుదొడ్ల స్థానంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన టాయిలెట్ల నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని,త్వరలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.రైతుల సంక్షేమం,మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మార్కెట్ కమిటీ తరఫున జంగాల శివరాం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానికల సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

### - టిడిపి యూనిట్ ఇంచార్జ్ మధుకర్ యాదవ్,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పిలుపు

**పెద్దమండ్యం (ప్రజా సీమ) :**

స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు సిద్ధం కావాలని మండల యూనిట్ ఇంచార్జ్ బిక్కా మధుకర్ యాదవ్,మండల టిడిపి ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు.మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం పెద్దమండ్యంలో కూటమి నేతల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ శంకర్ యాదవ్ ఆదేశాల ప్రకారం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రామాలలో ప్రతి కార్యకర్త కూటమి నాయకుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.కూటమి శ్రేణులు సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డిబాషా,మణి,ఫరూక్,జీవి రమణ,రఘునాథ,నాగార్జున,ఖాదర్ బాషా,మల్లికార్జున,గల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ విప్లవ కెరటం చేగువేరా

## -సామ్రాజ్య వాదానికి సింహస్వప్నం చే

## -నేడు ఆయన 59వ వర్ధంతి

క్యూబా సోషలిస్టు విప్లవంలో తరతరాలుగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు చేగువేరా. సామ్రాజ్య వాదానికి సింహస్వప్నంగా నిలిచాడు. అందుకే గొప్ప విప్లవకారుడయ్యాడు. 1928లో అర్జెంటీనాలో రోసిరోలో జన్మించాడు. ఇంజనీరింగ్ విద్య చదువుతున్నప్పుడు వ్యాధిగ్రస్తుల బాధలను చూసి చలించిపోయిన చేగువేరా ఇంజనీరింగ్ విద్యని మధ్యలో నిలిపివేసి బ్యూనస్ ఎయిర్స్‌లో వైద్యవిద్య అభ్యసించాడు. చదువు పూర్తయ్యాక లాటిన్ అమెరికా అంతటా పర్యటించాడు. ఉత్తర అమెరికాలో రైతులు, బొగ్గుగని కార్మికులు పీడిత తాడిత ప్రజల దుర్భరమైన జీవితాలను, నరకయాతన చూసి చలించిపోయాడు. అమెరికా సిఐఎ ప్రోద్బలంతో జాకబ్ అర్బంజ్ ప్రభుత్వాన్ని కూల దోసిన తీరు చేగువేరా ప్రత్యక్షంగా కళ్ళారా చూసాడు. మెక్సికో వెళ్లి నియంత బాటిస్టాను కూలదోసేందుకై పోరాడుతున్న క్యూబా విప్లవకారులతో అక్కడే పరిచయాలు పెంచుకున్నాడు. 1955 జూలైలో చేగువేరా ఫీడల్ కాస్ట్రోను కలుసుకున్నాడు. కాస్ట్రో వ్యక్తిత్వం ఆయనకు ఎంతో నచ్చింది. వారితో పాటు పోరాటంలో చేరాడు. క్యూబన్ట?ల అతనికి 'చే' అని పేరు పెట్టారు. అర్జెంటీనాలో ఆత్మీయులను ప్రేమగా పిలిచే పేరు అది. 1955 ఆగస్టు 19న చేగువేరా హిల్డా గడ్యా అనే ఆర్థికవేత్తను వివాహం చేసుకున్నాడు. చేగువేరా క్యూబా విప్లవకారులతో కలిసి విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1958 డిసెంబర్ చివరకు తిరుగుబాటు సేనలు శాంతా క్లారా పోరాటంలో విజయం సాధించారు. ఇది గొప్ప మలుపు తిప్పింది. 1959 జనవరి ఒకటవ తేదీన క్యూబా దేశంలో నూతన సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. చేగువేరా క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల గల గొప్ప సిద్ధాంతకర్త. ఆస్తమా అనునిత్యం వేధిస్తున్నా విప్లవోద్యమంలో వెనకడుగు వేయలేదు. 1959 క్యూబా విప్లవ అనంతరం చేగువేరా క్యూబా ప్రభుత్వంలో అనేకమైన కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించాడు. 1965 తరువాత క్యూబా కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. 1965లో ఆఫ్రికా వెళ్లి కాంగోలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. కాంగోలో పాట్రిస్‌లు ముంబా నాయకత్వాన ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పడితే అమెరికా దాన్నికూలదోసి ఆయనను హత్య చేయించింది. 1966 నవంబర్‌లో మారువేషంలో ఐరోపా మీదుగా బొలీవియా బయలుదేరి వెళ్లాడు. బొలీవియా వెళ్లే ముందు ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజల సంఘీభావ సంస్థను ఉద్దేశించి చేగువేరా ఒక సందేశాన్ని పంపించాడు. చిలీ అర్జెంటీనా, పరుగ్వే సరిహద్దులో గెరిల్లా స్థావరం ఏర్పరుచుకున్న చేగువేరా బొలీవియా సైనిక ప్రభుత్వంపై 11 మాసాలపాటు విప్లవ పోరాటం సాగించాడు. ఆయన టీంలోని యాభైమందిలో 17మంది క్యూబన్లు ఉండేవారు. చేగువేరా ఎక్కడినుంచి పోరాడుతున్నది ఎవ్వరికీ తెలియదు. చేగువేరా క్యూబా రాయబారిగా, రష్యా, చైనా తదితర అనేక దేశాలు పర్యటించిన ఆయన భారత్‌ను పర్యటించారు. ఆనాటి ప్రధాని నెహ్రూను కలుసుకున్నాడు. బానిసత్వంలో మగ్గిపోతున్న బొలీవియన్లకై పోరాటం చేయాలని చేగువేరా నిర్ణయించుకున్నాడు. చేగువేరా గెరిల్లాలతో ఒక లోయలో ప్రవేశించారు. దీనిని గమనించిన సైన్యం నలువైపులా లోయని చుట్టుముట్టి చేగువెరాను అతి దారుణంగా కాల్చి చంపారు. 1967 అక్టోబర్ 9న అమరుడైనాడు. 39ఏళ్ళకే ఆ విప్లవజ్యోతి ఆరి పోయింది .'"మీరు నన్ను చంపడానికి ఇక్కడ ఉన్నారని నాకు తెలుసు .కాట్ కవార్డ్.మీరు ఒక వ్యక్తిని మాత్రమే చంపుతున్నారు"అని తనను చంపినా విప్లవం ఆగి పోదని ధైర్యం గా చెప్పాడు .చేగువేరా ప్రాణాలు కోల్పోయినా అనంతరం ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. 1997 లో అక్టోబర్ 17 న చేగువేరాను క్యూబా శాంతా క్లారా లో మళ్ళీ గౌరవం గా సమాధి చేశారు.



# ప్రతి భారతీయుడికి స్ఫూర్తి రతన్ టాటా జీవితం

## - నేడు ఆయన ద్వితీయ వర్ధంతి



పది వేల కోట్ల రూపాయలుగా ఉండవలిసిన ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని ఒక్కడు ఒకే ఒక్కడు తన యుక్తి తో,తన వ్యాపార నిపుణతతో ఆరు లక్షల కోట్లకు ఎగబాకేలా చేసాడు. దాదాపు ఏడు లక్షల మందికి ఉపాధినిస్తూ,నూట యాభై ఏళ్ళ చరిత్ర కలిగిన టాటా గ్రూప్ ను అందనంత ఎత్తులో నిలబడేలా చేసాడు. నేడు ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్కుల వరకు ఇలా ప్రతి వ్యాపారంలో లోను ఖచ్చితంగా టాటా పేరు వినిపిస్తుంది.ఇంతటి ఘన చరిత్రను టాటా గ్రూప్ కు కట్టబెట్టేలా చేసాడు అతను. అతనే రతన్ టాటా. కొన్ని కోట్ల మంది భారతీయులకు ఆదర్శప్రాయడు ఈ జీవన విజేత. రతన్ టాటా గురించి చూసుకుందాం:1937 డిసెంబర్ 28 న దేశంలోనే ధనిక కుటుంబంలో జన్మించాడు రతన్ టాటా. ఏడేళ్ల వయసులోనే తల్లి తండ్రులిద్దరూ విడిపోవటంతో నాయనమ్మ దగ్గర పెరగవలిసి వచ్చింది. తన చదువును అమెరికాలోనే పూర్తి చేసుకొని ఆర్జెడి టాటా పిలుపు మేరకు జంషెడ్ పూర్ లోని టాటా స్టీల్ కంపెనీలో అప్రెంటీస్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు రతన్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో, తన నైపుణ్యంతో టాటా కంపెనీలో ఒక ఉత్తమ ఉద్యోగిగా ఎదిగగలిగాడు రతన్. ఆ విధంగా కొన్ని సంవత్సరాలు ఉద్యోగిగా పనిచేసిన తరువాత 1991 లో ఆర్జెడి టాటా నుండి టాటా గ్రూప్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించాడు రతన్. అప్పట్లో ఈ నిర్ణయాన్ని బోర్డు అఫ్ మెంబెర్స్ లో చాలా మంది వ్యతిరేకించారు. అనుభవం లేని రతన్ చేతిలో ఇన్ని కోట్ల వ్యాపార సామ్రాజ్యం నడవలేదని అందరు వాదించారు. కానీ వారికి ఆనాడు తెలియదు పాపం ఇతడే టాటా గ్రూప్ ను దశదిశలా వ్యాపించే ఘనుడు అవుతాడని... చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత టాటా గ్రూప్ లో సమూల ప్రక్షాళన చేసాడు రతన్. రాత్రి పగలు కష్టపడి పది వేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని తన అసాధారణ వ్యాపార నైపుణ్యంతో ఆరు లక్షల కోట్ల విలువ చేసే కంపెనీగా మార్చాడు రతన్. దేశ వాణిజ్య , పారిశ్రామిక పురోగతిలో కీలక పాత్ర పోషించాడు. నేడు టాటా గ్రూప్ 90 కి పైగా దేశాలలో విస్తరించి వందకు పైగా వ్యాపారాలలో తన ముద్రను వేసి, దేశంలోనే కాదు, ప్రపంచం లోనే అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా నిలబడింది. వ్యాపార సామ్రాజ్యంలో ఒక శిఖరంగా ఎదగగలిగింది.ప్రతి మధ్య తరగతి వాడికి సొంతంగా ఒక కారు ఉండాలనే ఉద్దేశంతో కేవలం లక్ష రూపాయలకే టాటా నానో కారును మార్కెట్లోకి తెచ్చి పెను సంచలనాన్నే సృష్టించాడు రతన్.. నానో కారు ఓ సంచలనం: టాటా గ్రూప్ భారత దేశానికి ఎన్నో కొత్త కొత్త వ్యాపారాలను పరిచయం చేసింది. నేడు ఎయిర్ ఇండియా గా పిలబడుతున్న విమానయాన సంస్థను మొదట టాటాఎయిర్ లైన్స్ పేరుతో 1868 లో జంషెడ్ జీ టాటా స్థాపించాడు. కాలక్రమంలో అది కాస్త ప్రభుత్వం చేతిలోకి వెళ్ళింది. ఇప్పుడు మళ్లీ టాటా ల చేతికే వచ్చింది. అలాగే భారత దేశంలో మొట్టమొదటి హోటల్ అయిన తాజ్ హోటల్ ను ప్రారంభించింది కూడా టాటాలే. బ్రిటన్ కు చెందిన టేట్లి అనే కంపెనిని టాటా టీ లో కలుపుకొని ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద టీ కంపెనీ గా టాటా టీ ఎదిగింది. అంతే కాదు మనల్ని పాలించిన బ్రిటిషర్లకే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగాడు రతన్ టాటా. ఎన్నో విదేశీ కంపెనీలను టాటా గ్రూప్ లో కలుపుకొని టాటా ను ఒక మహా సామ్రాజ్యంగా ఎదిగేలా చేసాడు. 1998 లో టాటా ఇండికా కార్లను ప్రవేశ పెట్టారు. అయితే దురదృష్టవశాత్తు ఆ కార్లు మొదటి సంవత్సరంలోనే ఫెయిల్ అవటం తో రతన్ టాటా ఇండికా కార్ల వ్యాపారాన్ని అమ్మేయాలని భావించాడు. ఇందు కోసం అమెరికా లోని ఫోర్డ్ కంపెనీకి తన టీం తో పాటు రతన్ టాటా కూడా వెళ్లారు. అయితే ఫోర్డ్ కంపెనీ చైర్మన్,రతన్ టాటా ను మీకు కార్లు ఎలా తయారు చేయాలో తెలియనప్పుడు కార్ల బిజినెస్ ఎందుకు స్టార్ట్ చేసారు అని అవమానించాడు. ఈ సంఘటనతో ఆ డీల్ మాట్లాడకుండానే వెనుదిరిగి వచ్చేసారు. కొన్ని సంవత్సరాల తరువాత టాటా ఇండికా నష్టాలనుండి లాభాల లోకి రావటం మొదలు పెట్టింది.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా , అదే సమయంలో ఫోర్డ్ కంపెనీకి చెందిన జాగ్వార్ ,లాండ్రోవర్ కార్లు భారీగా నష్టాల్లోకి వెళ్లిపోయాయి. ఆ సమయం లోనే రతన్ ఆ రెండు కంపెనీలను నేను కొంటాను అని ఫోర్డ్ కంపెనీకి ఆఫర్ చేసాడు రతన్. అప్పుడు ఫోర్డ్ కంపెనీ చైర్మన్ తన టీం తో అమెరికా నుండి ముంబై కు వచ్చాడు. ఆ విధంగా తనను అవమానించిన వారికే గుణపాఠం చెప్పాడు రతన్. నానో కార్ల ఉత్పత్తి కోసం పశ్చిమ బెంగాల్ లో ఏర్పాటు చేసిన ప్లాంటును అక్కడి రైతులు వ్యతిరేకించడంతో ,ఆ ప్లాంటు మరొక చోటుకు మార్చటంతో వేల కోట్ల నష్టాన్ని చూడవలసి వచ్చింది . పాకిస్థాన్ ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తాజ్ హోటల్ పై జరిపిన ఉగ్ర దాడిలో వందల మంది అతిథులను, తమ ఉద్యోగస్థులను పోగొట్టుకోవాల్సివచ్చింది. ఈ సంఘటన రతన్ ను మానసికంగా ఎంతో బాధించింది. లక్షల కోట్ల విలువ చేసే కంపెనీలకు అధిపతులైనా టాటా వంశీయులు ఇంతవరకు ఏనాడూ ఫోర్బ్సు ధనవంతుల జాబితాలో నిలవలేదు. ఎందుకంటే టాటా గ్రూప్ నుండి వచ్చే లాభాలలో 66శాతం టాటా ట్రస్టులకు విరాళంగా ఇవ్వటం జరుగుతుంది. దేశ సామజిక పరిస్థితులు మెరుగుపరచటానికి టాటా ట్రస్టులు ఎంతగానో కృషి చేస్తున్నాయి.తాజ్ ఉగ్ర దాడిలో నష్టపోయిన వారికి అన్ని విధాలా సహాయమందించాడు రతన్. బ్రహ్మచారి గా ఉంటూ నలుగురి బాగు కోసం బతుకుతున్న మహనీయుడు రతన్ టాటా. తన ప్రతిభను మెచ్చి పలు దేశాలలోని యూనివర్సిటీలు తనను గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అంతే కాదు భారత ప్రభుత్వం పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లతో రతన్ ను గౌరవించింది. కోట్లకు అధిపతి అయినా ఏనాడూ కుసుమంత గర్వాన్ని కూడా ప్రదర్శించలేదు రతన్ టాటా. 84ఏళ్ళ వయసులోనూ సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ కోట్ల మంది భారతీయుల హృదయాలను గెలుచుకున్నాడు రతన్.నేడు రతన్ టాటా అంటే ఒక వ్యక్తి కాదు,ఒక సంస్థ , ఒక బ్రాండ్. వీటన్నిటికీ మించి సృజనాత్మకత , దార్శనికత ఉన్న ఒక గొప్ప మానవతావాది. ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రతన్ టాటా 2024 అక్టోబరు 9న 86 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచారు. రక్తపోటు అకస్మాత్తుగా పడిపోవడంతో అక్టోబరు 7న బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆయనకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వైద్యులు చికిత్స అందించిన లాభం లేకుండా పోయింది. నేడు 130 కోట్ల మంది భారతీయులు మనసారా సగర్వంగా ఇతడు మా భారతీయుడు అని చెప్పుకునే వారిలో ముందు వరుసలో ఉంటాడు రతన్ టాటా. అతని సాగించిన జీవన ప్రయాణం నేడు మనందరికీ స్ఫూర్తిదాయకం.

# బిఆర్ అంబేడ్కర్ కు నిజమైన వారసుడు, బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం

## -రక్తపు బొట్టు నేలరాలకుండానే బ్యాలెట్‌తో రాజ్యాధికారం సాధించిన మహనీయుడు

## -నేడు ఆయన వర్ధంతి



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నిజమైన వారసుడిగా,బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం అని చెప్పవచ్చు. బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు–ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. "కులాన్ని నిర్మూలిద్దాం–బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు.భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు.రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు..రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్దతిలో రాజ్యాధికారం సాధించవచ్చుని నిరూపించాడు. "ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు."ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు– రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు.సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు పూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి పూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు. లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు. కాన్షిరామ్ గారి రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే.ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెఫ్‌ను 1978లో ప్రారంభించాడు."నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు.చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు.బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు. విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్దత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు.ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించిన కాన్షిరామ్ అక్టోబర్ 9, 2006న గుండెపోటుతో న్యూఢిల్లీలో మరణించాడు. ఆయన మరణం బహుజన సిద్ధాంతానికి తీరని లోటు.

**దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు.**

## భారతీయ సినిమా ఒక గొప్ప నటుడిని కోల్పోయింది.. నానా పటేకర్ మృతిపై ఎన్టీఆర్ భావోద్వేగం



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బాలీవుడ్ దిగ్గజ నటుడు నానా పటేకర్ (75) కన్నుమూయడంతో సినీ లోకం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన హఠాన్మరణం పట్ల యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. భారతీయ సినిమాకు నానా పటేకర్ అందించిన అమూల్యమైన సేవలను ఎన్టీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు."భారతీయ చిత్రసీమలోని అత్యుత్తమ నటులలో ఒకరైన నానా పటేకర్ గారి మరణ వార్త విని ఎంతో కలత చెందాను. ఆయన ఏ పాత్ర చేసినా అందులో అద్భుతమైన నిజాయితీ, తీవ్రత కనిపించేవి. ఆయన నటన ఎప్పుడూ కేవలం నటనలా అనిపించకుండా, తెరపై ప్రత్యక్షంగా జీవం ఉట్టిపడుతున్నట్లు ఉండేది" అని ఎన్టీఆర్ కొనియాడారు. భారతీయ సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు, సృష్టించిన మరువలేని పాత్రలు తరతరాల పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయని ఎన్టీఆర్ పేర్కొన్నారు. నానా పటేకర్ కుటుంబ సభ్యులకు, ఆయన ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ "ఓం శాంతి" అని సంతాపం తెలిపారు.

## మైసూరు చాముండేశ్వరిని దర్శించుకున్న మంచు మనోజ్ దంపతులు



మంచు మనోజ్ దంపతులు మైసూరులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాముండేశ్వరి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భార్య మౌనికతో పాటు పిల్లలు ధైరవ్, దేవసేన శోభలతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం ఈ ఆధ్యాత్మిక యాత్రకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఇక మంచు మనోజ్ ప్రస్తుతం సినిమాల పరంగా ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఆయన నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'డేవిడ్ రెడ్డి'. హనుమా రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో రమ్యకృష్ణ కీలక పాత్ర పోషిస్తుండగా, మారియా ర్యాబోషాప్కా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సముద్రఖని తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాను 1897 మరియు 1920ల మధ్య బ్రిటిష్ కాలం నాటి చారిత్రక నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు.మరోవైపు, నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'దాదా' చిత్రంలోనూ మనోజ్ ఓ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ మైసూరులో శరవేగంగా జరుగుతోంది. షూటింగ్ షెడ్యూల్ నుంచి కాస్త విరామం దొరకడంతో ఆయన తన కుటుంబంతో కలిసి చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు.

## డేటింగ్ యాప్స్‌తో ప్రేమ చిక్కుల్లో పడింది: నటి ఐశ్వర్య లక్ష్మి

ప్రస్తుత ఆధునిక కాలంలో డేటింగ్ యాప్స్, సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతో ప్రేమను వెతకడం చాలా సులభం అయిందని చాలామంది అనుకుంటారు. కానీ ఈ ఎక్కువ ఆప్షన్లే నేడు ప్రేమను మరింత కష్టతరం చేశాయని చెబుతుంది ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ వేదికగా వచ్చిన లవ్ అనే వెబ్ సిరీస్‌లో నటించిన ఆమె ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆధునిక సంబంధాలు, డేటింగ్ యాప్స్ మరియు మారుతున్న రిలేషన్ అర్థాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.పాతకాలంతో పోలిస్తే ప్రస్తుతం సరైన భాగస్వామి కోసం అన్వేషణ చాలా గందరగోళంగా మారిందని ఐశ్వర్య తెలిపారు. అప్పట్లో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా ఒక క్లారిటీ ఉండేదని. కానీ ఇప్పుడు బోలెడన్ని ఆప్షన్లు ఉండటంతో అసలు ఏ దారిలో వెళ్లాలో తెలియక జనం అయోమయంలో పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా, నేటి తరం రిలేషన్‌షిప్‌లలో వస్తున్న సరికొత్త భాష చూసి తాను ఆశ్చర్యపోతుంటానని చమత్కరించారు. సిట్యుయేషన్‌షిప్, నానోషిప్ వంటి వింత పదాలే కాకుండా, తాజాగా 'బింజింగ్' అనే పదం గురించి నిన్ననే విన్నానని, నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే వినే ఈ పదం ఇప్పుడు ప్రేమ సంబంధాలకు కూడా వర్తిస్తోందని తెలిసి నవ్వుకున్నట్లు చెప్పారు.ఇక సమయం గడిచే కొద్దీ ప్రేమపై తనకున్న అవగాహన పూర్తిగా మారిపోయినట్లు ఐశ్వర్య వెల్లడించారు. తెరపై తీవ్రమైన, విషాదాంత ప్రేమ కథల్లో నటించడానికి ఇష్టపడే తను, నిజ జీవితంలో మాత్రం ప్రశాంతమైన, సులభమైన ప్రేమనే కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. జీవిత భాగస్వామి ఎంపికలో స్నేహానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. 'ప్యార్ దోస్తీ హై' అనే భావన ఎంత నిజమో తన చుట్టూ ఉన్న విజయవంతమైన వివాహిత జంటలను చూశాక అర్థమైందని, భార్యాభర్తలుగా మారడానికి ముందు వారు మంచి స్నేహితులుగా ఉండటం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు.



## నానా పటేకర్ మృతిపై తనుశ్రీ దత్తా షాకింగ్ రియాక్షన్.. 'ఈవిల్ డెడ్' అంటూ పోస్ట్



బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్ ఈ రోజు తెల్లవారుఝామున కన్నుమూసిన విషయం తెలిసిందే. 75 ఏళ్ల వయసులో అక్టోబర్ 8న గోవాలోని తన నివాసంలో గుండెపోటుకు గురైన ఆయనను ఆసుపత్రికి తరలించినప్పటికీ వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నానా పటేకర్ మరణవార్తతో సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. బాలీవుడ్‌తో పాటు మరాఠీ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అయితే నానా పటేకర్ మృతిపై నటి తనుశ్రీ దత్తా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.నానా పటేకర్ పేరు నేరుగా ప్రస్తావించకుండా ఆమె సోషల్ మీడియాలో ఓ వీడియోను పంచుకున్నారు. తాను ఈ వార్త విన్నానని, అయితే వెంటనే ఎలాంటి స్పందన ఇవ్వాలో తనకు అర్థం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం తాను లక్నోలో జరగబోయే ఓ ముఖ్యమైన కార్యక్రమానికి వెళ్తున్నానని, దానిపైనే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇది తనకు చాలా విచిత్రమైన పరిస్థితి అని, తాను ముందుగా ఒక కార్యక్రమం కోసం సిద్ధమై ఉన్న సమయంలో ఈ వార్త వచ్చిందని చెప్పారు. ఈ వార్త కారణంగా మీడియా మొత్తం ఆ అంశంపైనే దృష్టి పెట్టే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తన వీడియోలో 'ఈవిల్ డెడ్' అనే పదాన్ని ఉపయోగించడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే నానా పటేకర్ కుటుంబానికి మాత్రం ఆమె సానుభూతి తెలిపారు. తను పూర్తిగా ఎలా స్పందించాలో అని ఇంకా ఆలోచిస్తున్నానని ఆమె వెల్లడించారు.తనుశ్రీ దత్తా, నానా పటేకర్ మధ్య వివాదం కొత్తది కాదు. 2018లో బాలీవుడ్‌లో మీటూ ఉద్యమం తీవ్ర చర్చకు వచ్చిన సమయంలో నానా పటేకర్‌పై తనుశ్రీ దత్తా లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా షూటింగ్ సమయంలో ఓ పాట చిత్రీకరణ సందర్భంగా తనతో నానా పటేకర్ అనుచితంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. తన అభ్యంతరాలను పట్టించుకోకుండా అసౌకర్యంగా అనిపించే నృత్య భంగిమలు చేయాలని ఒత్తిడి చేశారని ఆమె అప్పట్లో వెల్లడించారు. నానా పటేకర్ మాత్రం ఈ ఆరోపణలను ఖండించారు.ఈ వివాదం తర్వాత బాలీవుడ్‌లో మీటూ ఉద్యమంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. తనుశ్రీ దత్తా చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ కేసుకి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేసి, 2019లో తగిన ఆధారాలు లభించలేదని పేర్కొన్నట్టు సమాచారం.

## బాలీవుడ్ క్రాంతివీర్.. నానా పటేకర్ డైలాగ్ వీడియో

బాలీవుడ్‌లో నానా పటేకర్(ఛీఱఝ ూఫవఝతీ) ఓ క్రాంతివీర్ . ఆయన నటించిన క్రాంతివీర్ చిత్రం ప్రత్యేకమైంది. 1994లో రిలీజైన ఆ ఫిల్మ్‌లో ప్రతాప్ పాత్రను పటేకర్ పోషించాడు. ఆవేశపూరితమైన ఆ పాత్రలో నానా పటేకర్ అత్యద్భుతంగా నటించాడు. అప్పట్లో ఆ ఫిల్మ్ ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. డైలాగ్స్ చెప్పడంలో పటేకర్ తనకు తానే సాటి. స్టేజ్ పర్ఫార్మెన్స్ నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన నానా పటేకర్ ఎంత పెద్ద డైలాగ్ అయినా అలవోకగా చెప్పేవాడు. ఆ డైలాగ్‌లో ఇంటెన్సిటీ ఏమాత్రం తగ్గేది కాదు. చాలా సంక్లిష్టమైన పాత్రలు చేస్తూ.. తన ప్రేక్షకులను మెప్పించేవాడు. క్రాంతివీర్ చిత్రంలో ఉరి తీసే సీన్‌లో నానా పటేకర్ చెప్పిన డైలాగ్‌లు ఇప్పటికీ మారుమోగుతుంటాయి. ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఆ పాత్రను అద్భుతంగా మలిచారు. ఆగయా మేరి మౌత్ కా తమాషా దేక్నే అంటూ నానా పటేకర్ తన డైలాగ్స్‌తో ఊగిపోతాడు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మౌనంగా ఉండకూడదని ఆ పర్ఫార్మెన్స్‌తో గర్జిస్తాడు. రాజకీయం, మతం లాంటి అంశాలపైన కూడా ఆ సీన్‌లో భారీ డైలాగ్‌లు ఉంటాయి. క్రాంతివీర్‌లో ప్రతాప్ పాత్ర పోషించిన నానా పటేకర్‌కు జాతీయ ఉత్తమ నటుడు అవార్డు దక్కింది. నానా పటేకర్ ఇక లేరు. కానీ ఆ ఫిల్మ్ వీడియో ఇప్పుడు మళ్లీ వైరల్ అవుతోంది.

## మళ్లీ తెరపైకి 'కొత్త బంగారు లోకం' జోడీ.. ఆసక్తికరంగా 'నా ఔఅటవ మిస్సింగ్' టీజర్

ప్రముఖ నటులు వరుణ్ సందేశ్, శ్వేతా బస్సూ ప్రసాద్ జంటగా నటించిన సరికొత్త క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'నా ఔఅటవ మిస్సింగ్'. దాదాపు 18 ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ కలిసి నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా' (ూాష్ట్రు) ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీజర్‌ను విడుదల చేయగా ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. అమలాపురం బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం ఓ డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది. పెళ్లయిన కొద్ది రోజులకే భార్య అకస్మాత్తుగా అదృశ్యం కావడం, ఆ తర్వాత భర్త పోలీసులను ఆశ్రయించడం, భార్య గతం తాలూకు కొన్ని దిగ్భ్రాంతికరమైన విషయాలు తెలిశాక భర్తలోనే ఆమెపై అనుమానాలు మొదలుకావడం వంటి ఆసక్తికరమైన మలుపులతో ఈ టీజర్ సాగుతుంది. స్వాతి ప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కొమర మీడియా వర్క్స్ బ్యానర్‌పై శివ కాంతనేని, ఆర్. వెంకటేశ్వర రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్, శ్వేతా బస్సూ ప్రసాద్‌తో పాటు ప్రవీణ్, మోహిత్, జబర్దస్త్ సత్య శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ భాషల్లో కూడా అక్టోబర్ 22 నుండి 'ఆహా' ఓటీటీలో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది.

## విడుదలకు ముందే 'రామాయణ' నిర్మాతకు ఐటీ షాక్.. ముంబయి కార్యాలయాల్లో తనిఖీలు



బాలీవుడ్ 'రామాయణ' నిర్మాతల్లో ఒకరైన నమిత్ మల్హోత్రాకు చెందిన కార్యాలయాల్లో ఆదాయపు పన్ను శాఖ (×ు) అధికారులు సోదాలు నిర్వహించారు. ముంబయిలోని ఆయన సంస్థ 'ప్రైమ్ ఫోకస్ లిమిటెడ్' కార్యాలయాలతో పాటు, ఆర్థిక సలహాదారులు మరియు సీఏ ఆఫీసుల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. విదేశీ లావాదేవీలు, నిధుల బదిలీకి సంబంధించిన పత్రాలపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఐటీ సోదాల వార్తల కారణంగా స్టాక్ మార్కెట్‌లో 'ప్రైమ్ ఫోకస్' షేరు విలువ సుమారు 8 శాతం వరకు పడిపోయింది. అయితే, ఈ తనిఖీలపై ఐటీ శాఖ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సుమారు రూ.4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదల కానున్న తరుణంలో ఈ ఐటీ రైడ్స్ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## ఏఐతో మార్ఫింగ్ ఫొటోలు.. హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్

డీప్‌ఫేక్ సాంకేతికతతో తనపై వస్తున్న అసభ్యకరమైన పోస్టులు మరియు మార్ఫింగ్ చేసిన చిత్రాలపై నటి, మండి లోక్‌సభ సభ్యురాలు కంగనా రనౌత్ న్యాయపోరాటానికి దిగారు. తన అనుమతి లేకుండా ఇంటర్నెట్‌లో ప్రసారం అవుతున్న అశ్లీల కంటెంట్, తన వ్యక్తిత్వ హక్కులను హరించేలా ఉన్న తప్పుడు ప్రచారాలను అడ్డుకోవాలని కోరుతూ ఆమె ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ వికాస్ మహాజన్ సంబంధిత ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. ఈ తరహా నకిలీ కంటెంట్ సెలబ్రిటీల వ్యక్తిగత గౌరవానికి, ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగిస్తోందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కాగా, ఇదే తరహాలో టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ కూడా తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించిన విషయం విచారణ సందర్భంగా ప్రస్తావనకు వచ్చింది.ప్రస్తుతం సెలబ్రిటీల పర్సనాలిటీ రైట్స్ రక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న వారి జాబితా పెరుగుతోంది. ఇదివరకే అమితాబ్ బచ్చన్ కుటుంబంతో పాటు సల్మాన్ ఖాన్, పవన్ కల్యాణ్, ఐశ్వర్య రాయ్ తదితరులు సైతం తమ పేర్లు, ఫొటోలను వాణిజ్యపరంగా దుర్వినియోగం చేయకుండా కోర్టుల ద్వారా మధ్యంతర ఉత్తర్వులు పొందారు. సెలబ్రిటీల ఇమేజ్‌ను అడ్డుపెట్టుకుని అసత్య ప్రచారాలు చేసే వారిపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma